# "పామరులు"

—కలిమి నాగేశ్వరరావు

మండు టెండలు నీళ్ళకుళాయిలు తెరచినా మూసినా ఒకటే అప్పట్లో చలివేంద్రములు కనబడలేదు గానీ "తీపికల్లు" దుకాణాలు బాగా అగపడినాయి, ఇదేపల్లెటూరయితే మంచినీళ్ళడిగితే మజ్జిగ పోసేవారట వెనుక జేబులు నిండుకునె నోరడుగు రావడములేదు. మెతుకులు కటికి రోజు దాటింది. కొన్ని గంటలుగ నీరే ప్రాణాధారము దుస్తులు మాసినా వేషము పటాటోపముగ వుందేమో... ఒక ఫలహారశాలదూరి పటినీళ్లు మాత్రమే సేవించి వస్తుంటే తినేవాళ్ళు-తాగేవాళ్ళు చూచేవాళ్ళు నాకే సికళ్ళప్పగించారు. అయినా నాకేం పర్వాలేదు. తినేసి బిల్లు చెల్లించక తప్పించుకురావడము నేనూ తర్ఫీదుచేశానా ఆమాదు కాకున్నా మరోమారుకన్నా అరితేరేవాణ్ణే కానీ నేవెతుక్కున్నది. పయినిస్తున్నది యిహలోక ప్రయాసలబాట

ఇదేతొలిసారి అతణ్ణికలియరావడము. రైల్లో కలిసినవాడు. ఒకరికొకరము ఎంతదగ్గరయినా మేంచేసిన స్నేహం అక్కడే. అతనేపలుకరించాడు. లేకుంటే అతడూ అయ్యే వాడుకాడు. అతడు ఒక కమీషన్ యేజన్సీ దుకాణా వాటాదారుడట నన్నాలకించి "ఏంచెబుతాం బాబూ! నిన్ను చూస్తుంటే యెంతో జాలేస్తుంది. స్వతంత్రంవచ్చాకసాధించనీ ప్రగతి కాగితాల్లోనూ సాధించినది మీబోటి చదువుకున్న నిరుద్యోగుల- నిరుపేదలల్లో సామాన్య బ్రతుకు కొట్టొచ్చినట్టు అవుపిస్తుంది. సరే! ఆశగలవరకూ ప్రయత్నముచేయి. అంతగడవని పరిస్థితయితే ఒకసారి వచ్చి నన్నుకలుసుకో... చూద్దాం అందాకా రోజులు వెళ్ళబుచ్చె తెరువు" అనిమాట్లాడాడు. ఇవాళ నేను యీవూరంతా వెదకినా పట్టువడని యీ చిరునామాయిచ్చాడు. పేటగానీ- వీధిగానీ తేడాపడవచ్చు. లేదా మార్పు జెందవచ్చు. ఊరు మారిపోతుందా? ఏమో ప్రారబ్ధ మహత్తు.

నగరశాసనాలు బలవంతంగా తెచ్చుకోజూస్తున్న పట్టణమేమో రాత్రులు యింటతప్ప మరోచోట నిద్రిస్తే లేనిపోనితంటా వచ్చేటట్టుంది వాతావరణం. ఎన్నో హోటళ్ళకు కడపకడకుపోయి అడుగలేకవచ్చేశాను. కాశీనాథనాగేశ్వరరావుగారు జనించివసించి మరణించినగడ్డ ఆవాసన కొందరితో కొందరికి పటివుంది. కొంత... విన్నాక తానూ వొకప్పుడు యిలా వున్నానని చెప్పి చెప్పమన్నారు. తమ ట్యుటోరియల్ కాలేజీలో గణితము హైస్కూల్లో ఆఖరితరగతివరకూ నాకు లెక్కల్లో బహుమతులు వచ్చాయి. అందులో యేవొక్కటే గణితపురోభివృద్ధికి దోహదకారి కాదు అన్ని పాదుకాపట్టాభిషేకములు- కుంజరయూథముల్లాంటివి.

మొదటిమాసము రెండు పూట్ల భోజనము పెట్టి చేతికి చోపదియిచ్చారు అసలే అది పగలు విద్యార్థులకు రాత్రిళ్ళు ప్రిన్సిపాల్ కుటుంబీకుల నిద్రలకు మలచబడుతున్న వలచని జాగా నేనూ దూరడము గడపడము వారి మాటలావుంచండి ప్రిన్సిపాల్‌గారి చిలిపి చూపుల, కరుకుమాటల అమ్మాయి దృష్ట్యా ముఖ్యంగా నాకు ప్రమాదము ప్రక్కనున్నట్టుకన్పట్టింది. అందుకే అన్ని పూరి గుడిసెలున్న సమానత్వము వుట్టిపడుతున్న ఈ వాడ కట్టున పది రూపాయిల్లో వసారా లాంటి గది ఒకటి చూశాను. అడ్వాన్సుగా ఒకనెల అద్దెయిచ్చి దిగాను ఊబిలో.

ఆ దొడ్డిలో యిల్లుగల వారితో కలిసి కాపురాలు వుంటున్నవారు ఆరు కుటుంబాలు. అందులో నేనొక్కణ్ణె ఒక కుటుంబం ఒక యింటి యజమాని రిటైర్డ్ డ్రైవరు తతిమ్మావారు ముఠాకార్మికులు ఆరోగ్యసూత్రాలు వంటబట్టలేదు వాళ్ళెవళ్ళకి జానెడు పొడవు చుట్టలు నోటికిదట్టించి తేపకు చారెడేసి తేప ఊస్తుంటారు యెక్కడ బడితే అక్కడ జీతము చేశారు నాకు వండుకు తింటున్నాను. సరిగా తినే వేళకి ధూమపానకుల ఫ్యాక్టరీగొట్టపు పొగలావచ్చేది కళ్ళంబడి నీరు పలమరింతలు వాంతులు స్థానము మారుద్దామా సర్దుబాటు అంతంత మాత్రం ఇల్లువదలివచ్చి రెండోమాసం నిండుతోనుంది కాస్త కూడా యింటికేమీ చేయలేకపోయాను.

తమ కెదురుగావున్న ఎదురింటి వెనుక గోడ పాడు చేయడము

[తరువాయి 20 వ పుట]

[5వ పుట నుండి]

యిక్కడివారికి పాముక చుట్టూ మూత్ర విసర్జనలు గాలివాటులకి అప్పుడప్పుడు అకంపు "ఇంటిపేరు కస్తూరివారు ఇంటిచుట్టూ కోడి పీతిళ్ళు" రాత్రిళ్ళు చెవులుమూసుకున్నా గింగుర్లెత్తేటంత హడావిడిలు సవ్వడులు నరకానికి విలు ప్రతిరూపం ఆవాడకట్టు.

అర్ధమయేటట్లు చెప్పడము కావాలి. ఏమిచదువుకుంటే యెవరిక్కావాలి. M. A. చదువుకున్న వానికన్నా B. A. చదువుకున్న వానియొద్ద బోధనా చతురత వుండవచ్చు. అంతమాత్రానికి వారిద్దరినీ లెక్క కట్టుమంటే! వారి సమర్ధతలను తేల్చమంటే!! నేనేం చదువుకున్నానో యెరుగ కుతూహలము విద్యార్థులకు. అది తెలిస్తే యీ రోజుల్లో యింకేమన్నా వుందా... కాలేజీనుండి అప్పుడే వచ్చి కూర్చున్నానుయింట. రిక్షా డ్రైవర్ "గొడుగు కావాలిటండీ పంతులుగోరూ" అడిగాడు ఇంతకు ముందు స్టౌ వొకటి చాప వొకటి పట్టుకువచ్చాడు. నేక్రయించలేదనుకోండి మళ్ళీ పట్టుకువచ్చాడు. "మీకు యెన్నున్నా యేమిటి గొడుగులు ఎక్కువయినటు కావాలా అని అడుగుతున్నారు." అన్నాను. "ఎబ్బె! మాకసలు గొడుగే లేదండీ" ... అయితే వుంచుకోక యిదేంపనీ?... 'ఆ! మాకెందుకండీ' మైనప్పట్టో... పరదాముక్కో చాలు మాకు.' ఇరుగువాడు ఎలా చెప్పేయనూ విరగ్గొట్టినట్టు వద్దులే నాకొకటుంది. చాలు. అనేశాను.

పక్కింటామెని బతిమాలుతున్నాడు. అత్యవసరమట. కనీసము ఐదురూపాయిలయినా యిప్పించమని ఎలా లేదన్నా కాదన్నా వుంటుంది ఆ ఛ్రసను వెల పదిపన్నెండు. కొత్తదిగూడాను. ఇతడి ప్రాకులాట దేనికోకాదు. పరగడుపునే త్రాగుతాడు. చౌకకాదు కాబట్టి గానీ సుఖముగూడా దానితోనే కడిగేవాడు. ఇంకా పడలేదు కాబోలు సంపాదనంతా యిలానూ రావిచెట్టుక్రింద పేకాటలో పెట్టేస్తాడు. ఒక్కొక్కడు గెలుస్తాడే ఆరోజు యింట జాతర లాటిపబ్బము.

కాని యిలా సామాన్లు తెస్తుంటాడు యెక్కడవా అని... తప్పతాగిన మైకములో తనే వినే వారికి వివరించేవాడు. రిక్షానెక్కే ప్రయాణీకుల వస్తువులు వెంటనే కంటికి కనబడనిచోట యిముడుస్తారట. ప్రారబ్ధము ప్రాప్తించిన ప్రయాణీకుడు తన ఆవేగశీలతలో కానుకోక పోగొట్టుకుంటాడు. రిక్షాలో వదిలేసినట్టు యెప్పుడో జ్ఞాపకం వస్తే యేం లాభం.

వేసవికి గాలికోసమని దొడ్లో వాళ్ళంతా సగటున వాకిలినేశయనించారు. రెండు దాటవచ్చు. ఒక నవీనవేషధారి దొడ్లోకొచ్చి దివిటీల్లాటి కళ్ళతో చూస్తున్నాడు, 'ఎవరండీ' అని తొందరపడి అడక్కూడదనుకున్నా. ఇల్లుగల ఆమె సారా విక్రయికరాలు. ఆవేళపుడు కూడా 'కుతి', అయితే త్రాగవస్తుంటారు. అలాటి బాపతు అవచ్చు. కానీ వాడు దొంగ. వీధికుక్కవోటి మొరిగేసరికి యెవరో అరిచేసరికి ఉరికాడు వాడు.

# ప్రకటన

మ॥రా॥ శ్రీ విజయనగరం

సబార్డినేటు జడ్జి కోర్టులో

A. S. No. 8/1968

Between:

గొంప సన్యాశయ్య
—Appellant

And

కండేపల్లి అప్పలనాయుడు

etc. —Respondents

To

పోతల రామాయ్యమ్మ
(W/o రాజినాయుడు)

సా॥ అలమండ మేడచర్ల,

పయి నెంబర్ను నీ వగరాలుపయ్ని S. Kota D. M. C. file O.S. 5/66 రు డిక్రీ జడ్జిమెంట్లు పయిని అపీలు దాఖలు చేశినందున అందుక్కు నీకు ఏమయినా అక్షేపణలున్నయెడలతే 13-7-72 ది॥ పగలు 11 గంటలకు హైకోర్టులో హాజరయి మనవిచేసుకోవలెనని యిందుమూలంగా ప్రకటించడమయినది.

P. Narasinga Rao
Advocate



ఇల్లు కదిలి వీధిన పడాలంటే ఇరువురు నడిస్తేనే రాపిడయేటంతగొందు. అందు ఆరుగుగుపరకూ అమ్మలక్కలు అయ్యలన్నలు ప్రసంగిస్తుంటారు దంతావధానం చేసుకుంటూ అంగలి పుఖ్యాంశం ఏవి తేరగా ధనం చిక్కే మార్గాలా...ఎక్కడ ఉచితంగా ఏమిస్తున్నారా అనేవి మనిషిని నిలబడినా మళ్ళీ వారు కారు చూడనట్టు కొన్ని నిమిషాలు ఎక్కడమటుకు వుండదు. మనసుకు నచ్చని వాతావరణం. పరిసరం, అనుకుంటూ సరిపెట్టుకు గడుపుతున్నాను

చాలామంది విద్యార్థులు "మీయిల్లెక్కడండీ?" అనడుగుతున్నారు చెప్పకపోయినా తెలుసుకుంటారు. చూడనీ! చూచి మాష్టారిది 'కుచేలుడి కుటీరము' అనుకుంటారు. పూరింట్లో కాపురముండే మాష్టారు మిద్దెల్లో నివసిస్తున్న మాష్టారిలా బోధించలేదనుకుంటే పెద్ద పొరపాటే. మొదటి గురుకుల విద్యాలయాలన్నీ పూరింట్లే.

తనమట్టుకు తను గుట్టుగా వుంటున్నా ఉండనీయదు లోకం ఇల్లుగలామె యొక్క యేకైక పుత్రికారత్నము. పెళ్ళి తాంబూలాలు పుచ్చుకునడము గూడా ఆయింది. అయినా అవన్నెకన్నె విసురులు. చర్యలు అన్నీ యౌవ్వనం మీదికి సవాళ్ళు. ప్రతీరోజూ యింటి వంటకము ప వుతుంది. ఇచ్చే సమర్థత పుచ్చుకునే అర్హత తిరగ్గొడుతుండేవాణ్ణి దాంతో 'అడవిమనిషి' అని మకొకటి అని సూటిపోట్లు విసురుతుండేవాళ్ళు.

మొన్నటి తుఫానుకి యిళ్ళల్లోకి నీరు వచ్చింది ఆ యిక్కట్లు యించుమించు అందరికీ అనుభవమే రెండేళ్ళ మధ్య మట్టిగోడ నాని కూలిపోయింది. దాన తెరపికి కలెక్టరుగారికివ్వనున్న రిపోర్టుకై ఆ వార్డు కౌన్సిలర్ గారు సందర్శిస్తున్నారు. కౌన్సిలర్ గారు ఏ పార్టీ అభ్యర్థిగా పోటీచేసి గెలిచారో ఆ పార్టీ వాడే యిల్లుగలామె తమ్ముడు కౌన్సిలర్ గారు వస్తున్నట్టు ముందుగా తెలియజేయవచ్చి బీటువారిన మరో మట్టిగోడని చూచి ఎలాగూ మళ్ళీ కట్టించవలసినదే కదా యిదీ పడవేసే సెయ్యి డబ్బుకాస్త వొద్దేవస్తాది అని సలహాయిచ్చాడు "వరదబాధితులంటే ఎవరు?"...వరద వచ్చేక యేదో ఒక విధముగ అందరికీ బాధకలిగి తీరుద్ది ప్రభుత్వ సొమ్ము అని అనుకొని ప్రతీ వ్యక్తి లోకానికి యెంతటి వాడైనా అవనియి గనుక పామరుడే.

ఉదయము లేవడము జాగు వంట చేసుకోనకనే కాలేజీకి వెళ్ళాను. వండుకు తినాలి గనుక క్లాసులు అయిన వెంటనే పడివడిగా వస్తున్నాను యింటికి దారిలో పబ్లిక్ లెట్రిన వుంది. దాని గోడలకు మలమును డబ్బాలతో ప్రోగు చేసి వుంచారు వాటి వారసపడివున్నాడు ఒక నడివయసు వాడు వచ్చి మాత్రము కాదు దీనాతిదినం. వాడు మా వొడ్లోని కాపురస్థుల ఒకడవడం మరీ విచారం.

కిరోసిన్ స్టౌపై కుతకుత వుడుకుతున్నది అన్నం ఎక్కడా కన్నం పొరలేదు కాబోలు డబ్బు లిమ్మని లేదా తెమ్మని తెగ బాదుతున్నాడు యింటి యిల్లాలిని రిక్షాడ్రైవర్ పిన్నా పెద్ద అతడి పిల్లలు ఘొల్లుమంటున్నారు కాస్త జాప్యమైనా సంస్కారవంతులయిన తనయులు కడుపున పుట్టాలట భవిష్యత్తును తీర్చి దిద్దాల్సిన తండ్రి ఎంతకర్కశంగా సాకుతున్నాడూ తన బిడ్డలనీ!!...అతడికి యెదిగిన కూతుళ్ళు యిద్దరూ ఒక కుమారుడు భార్య పాచి పనికి వెళతుంది. వండనిరోజు బిడ్డలకు తెచ్చుకున్న పాచికూడే పరమాన్నములా ఉపయోగిస్తది...

ఒక పిల్ల మట్టల కంపెనీ పనికి మరో పిల్ల పెద్ద బజారులో యేరిపారేసిన-దాచేసిన కూరగాయలను అమ్మి సొమ్ము తెచ్చి అమ్మి రేపోమాపో 'పుష్పవతి' అవనుంది, కుర్రాడు యింటికి ఒకరోజు వస్తే వారమురోజులు వదిలేస్తే కడదాకా బజారుల్లో అనాథపిల్లల్లో ఒకడిగా బ్రతుకు యిచ్చగించేవాడు. ఒకరోజు పిలిచి అడిగాను. వాడికి బడిలో చదువుకోనే కంటే అలా గడపడమే హాయిగా వుందట. అన్నమెక్కడ తింటావు బాబూ? తట్టల్లో పెట్టుకు గేటుకాడ అమ్ముతారే అక్కడ. పావలా పెడితే కడుపునిండిపోద్దీ...అదా!! అది యెంగిలి హోటళ్ళ విస్తర వదిలేయబడగా పనివాళ్ళ చాటుగా అమ్ముకునేది ఆకూరలూ అన్నినీ.

---

సీరియల్ నవల

# "ఆరాధన"

ప్రఖ్యాత నవలా రచయిత్రి

శ్రీమతి పాలకోడేటి వరలక్ష్మిగారి

అమూల్య రచన

చుక్కానిలో

త్వరలో

మొదలుపెడుతున్నామని

తెలియచేయటానికి

సంతసించుచున్నాము

— సంపాదకుడు

ఎదురింటి ముఠాకార్మికుడు ఆ రాత్రివేళ ఆలినికొడుతుంటే పొలికేకలు పెడుతుంది. కారణం ; గడచినరోజు పనిలో వచ్చిన కూలి మొత్తము ఆరురూపాయిలు త్రాగుడుకే ఖర్చుచేసేశాడు. అప్పోసప్పో చేసి వండుద్దని అతడిధీమా కాని ఆ గృహిణి ఆపనిచేయలేదు. అందుకు శిక్ష ఆ రూపాయిలు: భానోదయానికి మును పేపోయి అస్తమించి నాకగాని రాని ఆ కష్టజీవి అంతదాకా చెమటోడ్చి సంపాదించిన ఆర్జితమును ఇట్టేయిచ్చేశాడు వర్తినీళ్ళు చేయగలిగేటంత మేలుగూడా చేయని మధ్యానికి చేసేతులగై కొన్న యిల్లుగల ఆమె తన యింట ఒకకాపురము యిలా త్రిప్పటాలు పడుతున్నా కిక్కురుమనకుంది కనీసము "నేను సారాఅమ్మబట్టేకదా" అనన్నా అనుకుంటాదనుకోను.

మొన్నతుపానురోజుల్లో సారా నీరా విక్రయశాలలకు చేర నిరోధకాలేర్పడ్డాయి ఏంచేశారూ? గతిలేక గంజి మతిలేక పాలు అదీ లేని వాళ్ళు నీళ్ళుత్రాగి ఆతపనలు నెమ్మదింప జేసుకున్నారు. దొరికిన చోట విజయవాడ స్టేషన్లో కప్పు కాఫీ రూపాయికి అమ్మినట్లు ప్రతి సారా చుక్కా అమ్మేరనుకుంటుంటే వినబడింది.

మరో ముఠాకార్మికుడు నడిప్రాయం దాటింది. అతడితో ఒక ఆదివారపు తీరికన త్రాగుడుమానుడు గూర్చి చర్చించా. అలవాటయిపోయింది బాబయ్యా ఏరోజు అదో డకపోతే అయ్యాల వొళ్లంతా నెప్పిలు. తెల్లారి పన్లోకి యెళ్లేను అడుగులు తడబడుతూ నడిచేవరకు తల్లిపాలు త్రాగి సత్తువసంపాయించుకున్నాం. పెద్దయ్యాక కూడా నడవడానికి తల్లిపాలు తాగుతున్నామా? శ్రేష్ఠములో సారానీరా తల్లి చనుబాలను గూడా మించాయేం?...

పాపం! అతనకి యీడొచ్చిన కుమారుడు కుమార్తె వున్నారు. చూస్తే యితడికి స్థిరచరాస్తులు లేవు వచ్చేదేదాలీ చాలకుంటుంది. కొడుక్కిచేయకున్నా పెళ్ళాన్ని తెచ్చుకునేటంత సమర్థుడు కానీ ఆడపిల్ల ...బొంగరముకు తగ్గ తాడు దొరక్కపోదు. కానీ ఏలేవాడు అన్ని వేళల్లో ఆదుకునేవాడు. ఓదార్చేవాడు- అభిమానించేవాడు అవొద్దూ అభర్త ఎందరో కనిపిస్తున్నారు మోజు తీరగానే పరారయే పేచీలతో విడాకులిడే దగారాయుళ్ళు మోసగాళ్ళు రోజులభర్తలగా నెలపతులుగా చలామణిఅయి చలాయిస్తున్నారు.

అమ్మేవాళ్ళుఅరికట్టబడాలంటే తయారీని రూపుమాపాలి. ఇన్ని బలవర్ధక ఆరోగ్యదాయక టానిక్కులు ఉత్పత్తయి విరివిగా నిలువలు పడి వుంటుండగా... మరి యిందేంత రుచివుందో... వీటికే యెగబడుతున్నారు. కొందరిలు వల్లా నోళ్లుజాపి రిక్షా డ్రైవరుకి

[సశేషం]

---

## NOTICE

IN THE COURT OF THE 1st ASST. JUDGE CITY CIVIL COURT AT SECUNDERABAD.

O. S. No. 157 of 1963

Between:-

S, Venkaji

...Plaintiff/Petitioner

And

Firm Bhart Grain Trading & Co. Osman Gunj, Hyd., represented by Partners Sri Narendra Dutt & others.

...Defendant/ Respondents.

To

Sri R. Venkatrama Reddy (deceased) per L. Rs.

1. Sri Vasunder Reddy S/o R. Venkatarama Reddy aged 33 years, Occ, not known R/o H. O. H. Pharmaceutical Company Ltd. Bombay.

2. Mrs. Mahendra Reddy W/o Sri Mahendra Reddy aged about 36 years Occ, Household, R/o Parkala Village, Dist. Warangal.

Please take notice that the above matter is posted to 18th July 1972. You both are therefore required to appear in the application for bringing on record the legal representatives of the deceased R. Venkatarama Reddy and also in main suit. In absence of your appearance on the date of hearing i. e. on 18-7-1972, either personally or through duly authorised Agent or Pleader, the matter will be determined exparte.

Issued Under the Order of the Court

Madhukar Rao Ganu
Counsel for the Plaintiff/ Petr.